## కోరిన కోర్కెలు తీర్చే దేవుడు తిమ్మప్పస్వామి

**మద్దికెర,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** మండల పరిధిలోని యడవలి గ్రామంలో వెలసిన తిమ్మప్ప స్వామి భక్తులు కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా వెలుగొందుతున్నాడు. ఈ నెల 29న తిమ్మప్ప స్వామి ఉరుసు 8వ రథోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 29న తిమ్మప్ప స్వామికి ఉదయం ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహిస్తారన్నారు. అలాగే భక్తులకు అన్నదాన కార్యక్రమం,సాయంత్రం స్వామి వారిని రథోత్సవంపై కూర్చోబెట్టి ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. తిరునాల సందర్భంగా గ్రామంలో పెద్దఎత్తున భజన,బండలాగుడు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎవరైనా పాల్గొనేలా భజన పోటీలు,బండలాగుడు పోటీలు ఉంటాయన్నారు. భజన,బండలాగుడు పోటీల్లో పాల్గొనే వారు రూ.400లు రుసుం చెల్లించి పాల్గొనాలన్నారు. భజన పోటీల్లో గెలుపొందిన వారికి 1వ బహుమతిరూ.20వేలు,2వ బహుమతి రూ.15వేలు,3వ బహుమతి రూ.10వేలు,4వ బహుమతి రూ.8వేలు,5వ బహుమతి రూ.6వేలు,6వ బహుమతి రూ.5వేలు అందిస్తారన్నారు. బండలాగుడు పోటీలు మార్చి 1వ తేదీన శుక్రవారం 8.45గంటలకు ప్రారంభిస్తారన్నారు. పోటీల్లో పాల్గొనే వారు మార్చి 1న గ్రామానికి చేరుకోవాలని గ్రామపెద్దలు తెలిపారు. బండలాగుడు పోటీల్లో గెలుపొందిన వారికి 1వ బహుమతి రూ.40వేలు,2వ బహుమతి 35వేలు, 3వ బహుమతి రూ.30వేలు,4వ బహుమతి రూ.20వేలు,5వ బహుమతి రూ.15వేలు,6వ బహుమతి 16తులాల వెండి,7వ బహుమతి రూ.10 వేలు,8వ బహుమతి రూ.8వేలు,9వ బహుమతి రూ.6వేలు,10వ బహు మతి రూ.5వేలు అందిస్తామన్నారు. భక్తాదులు అధిక సంఖ్యలో రథోత్స వానికి పాల్గొనాలని ఆలయ కమిటీ నిర్వాహకులు,గ్రామస్తులు కోరారు.

## డబ్ల్యుటిఓను బహిష్కరించండి



**ఆలూరు,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** డబ్ల్యుటిఓను బహిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి నారాయణస్వామి,సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు,సిపిఎం మండల కార్యదర్శి షాకీర్,రైతు సంఘం (ఏఐకెఎస్)మండల కార్యదర్శి ఈరన్న,ఏపిఎస్ ఆర్టీసి జిల్లా నాయకులు దాదావలిలు అన్నారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా రైతు,కార్మిక సంఘాల ఆద్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్‌లో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పంటలకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలన్నారు. రైతులకు వ్యతిరేకంగా ఉన్న డబ్ల్యుటిఓను బాయ్‌కాట్ చేయాలన్నారు. హర్యానా,ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై కాల్పులు జరిపి యువ రైతు మరణానికి కారణమైన హర్యానా పోలీసులపై క్రిమినల్ కేసులు పెట్టాలని,రైతులు పండించే పంటలకు సి2ప్లస్50 ఫార్ములా డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధర చట్టం చేయాలని,రైతుల రుణాలు మాఫీ చేయాలని,విద్యుత్ రంగ సంస్కరణలు నిలిపివేయాలని,వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అమలు చేయాలని 2021లో మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన చారిత్రాత్మక రైతు ఉద్యమం సందర్భంగా రైతాంగానికి ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ మరోసారి పంజాబ్,హర్యానా,ఉత్తర ప్రదేశ్ రైతులు ఫిబ్రవరి 13వ తేదీ నుండి ఢిల్లీలో ఉద్యమం చేపట్టారు. అయితే రైతుల డిమాండ్లను సానుకూలంగా స్పందించి,చర్చించి పరిష్కరించే దిశగా కాకుండ రైతులు ఢిల్లీకి చేరకుండ బిజెపి నేతృత్వంలో భారత ప్రభుత్వం రోడ్లపై ఇనుప మేకులు కొట్టి భారీ సిమెంటు దిమ్మెలతో బారికేడ్లు ఏర్పాటు చేశారన్నారు. ఢిల్లీ వైపు వస్తున్న రైతులను అడ్డుకునేందుకు శత్రు దేశ సైనికులపై చేసినట్లుగా భారత రాజ్యాంగంపై భారత ప్రభుత్వం యుద్ధం ప్రటించిందని దీంతో పంజాబ్‌కు చెందిన యువరైతు శుభకరణ్ సింగ్ మరణించాడన్నారు. 25మందికిపైగా రైతులు గాయాల పాలయ్యారన్నారు. ఇప్పటికే ముగ్గురు రైతులు గుండెపోటుతో మరణించారన్నారు. అనేక మంది రైతులు తీవ్రంగా గాయపడి ఆసుపత్రులలో ఉన్నారన్నారు. రైతులపై బిజెపి నేతృత్వంలోని భారత ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన దాడిని ఖండిస్తూ,భారత రైతాంగానికి మద్దతు ధరలు అమలు చేయవద్దని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్న డబ్ల్యుటిఓ సమావేశాలను బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు,కార్మిక సంఘాల నాయకులు లక్ష్మీకాంత్,గోపాల్‌గౌడ్,విఠల్,కృష్ణ,మైనా,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## చదరంగం జ్ఞానాన్ని పెంచుతుంది




**నంద్యాల విద్య, ఫిబ్రవరి 26, ప్రభతావార్తః** చదరంగం క్రీడా మేధస్సుతో పాటు జ్ఞానాన్ని పెంపొందిస్తుందని దీనివల్ల విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం పెరుగుతుందని ఐఎంఎ రాష్ట్రశాఖ మాజీ అధ్యక్షుడు, జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డా.రవికృష్ణ పేర్కొన్నారు. సోమవారం టెక్కెలో ఉన్న స్కూల్‌లో చదరంగం పోటీలను నిర్వహించారు. డా.రాజశేఖర్‌రెడ్డి సౌజన్యంతో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పోటీల్లో విజయాలు సాధించాలంటే నిత్యసాధన అవసరమని క్రీడల్లో ఉన్నతస్థాయికి చేరుకోవాలంటే అంకితభావం క్రమశిక్షణ చాల అవసరం అన్నారు. ఈచదరంగం పోటీల్లో ఆళ్లగడ్డకు చెందిన మామిళ్ళ యుగంధర్, నంద్యాలకు చెందిన షెక్ అద్నాన్, అమీన్, హార్షవర్ధనాచారి, కాల్వ నాగ శ్రీనిష్ విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో రామసుబ్బారెడ్డి, నెరవాటి కృష్ణసాయి రోహిత్, ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలల కరస్పాండెంట్ దినేష్‌రెడ్డి, రాకేష్, రాజేష్‌తో పాటు సుజాత, పుల్లయ్య, ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## ఆవుల కృష్ణయ్య యాదవ మూర్తికి భూమా సంతాపం



**చాగలమర్రి,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణానికి చెందిన మండల బీసీ సంఘం గౌరవాధ్యక్షులు ఆవుల కృష్ణయ్య యాదవ్(75) అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న జిల్లా తెలుగు యువత నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి సోమవారం గ్రామానికి చేరుకుని కృష్ణయ్య మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ సంతాపం తెలిపారు.సంతాపం తెలిపిన వారిలో రాష్ట్ర టీడీపీ మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు ఎం.ఎస్.అన్సర్ బాషా,గుత్తి నరసింహులు,కొలిమి ఉసేన్‌వలి,కొలిమి షరీఫ్,సల్ల నాగరాజు, రామసుబ్బయ్య,జెట్టి నాగరాజు,అబ్దుల్లా,అజీమ్,కరీముల్లా,గఫార్,బషీర్,బీసీ సంఘం నాయకులు ఉన్నారు.

## జగనన్నకు చెబుదాం స్పందన విజ్ఞప్తుల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోండి

**–జాయింట్ కలెక్టరు రాహుల్‌కుమార్‌రెడ్డి**



**నంద్యాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త ప్రతినిధిః** స్పందన సమస్యల వేగవంత పరిష్కారానికి ప్రతే ్యక శ్రద్ధ తీసుకోవాలని జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి జిల్లా అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరే ట్‌లోని వైఎస్సా ్ర్ సెంటనరీహాల్‌లో ప్రజాఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టరుతో పాటు డిఆర్వో పద్మజ, ఇతర జిల్లా అధికారులు, జిల్లాలలోని వివిధ నలుమూలల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈసందర్భంగా జేసి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం స ్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి వేగవంత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పరిష్కరించలేని సమస్యలకు సరైన రీతిలో ఎండార్స్‌మెంట్ ఇచ్చి అర్థమయ్యేలా ఆర్జీదారునికి వివరించాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కొని ్న వినతులు ఆత్మకూరు మండలానికి చెందిన ఫిరోజ్ బాషా తనకు సర్వేనం.35/ఎలో 5.08 ఎకరాలు ఉందని అందుకు సంబంధించిన డి నమూన పట్టా పొందానని అన్‌లైన్‌లో ఈపాసుపుస్తకం రాలేదని ఇప్పించాలని జేసికి ధరఖాస్తు సమర్పించుకున్నారు. గడివేముల మండలం కొర్రపోలూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు తాను 2013 సంవత ్సరంలో హౌసింగ్ బిల్ మంజూరు అయినట్లు అన్‌లైన్‌లో చూపిస్తుందని కానీ నాకు అకౌంట్‌లో జమ కాలేదని తన సమస్యను పరిష్కరించాలన్నారు. ఇంకా ఈకార ్యక్రమంలో 176 మంది ఆర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జాయింట్ కలెక్టరుకు ఆర్జీలు సమర్పించారు. ఈసమస్యలన్ని విథిన్ ఎస్ఎల్ఏలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తు అదేశాలు జారీచేశారు.

## పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



**చాగలమర్రి,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:** మార్చి 3వ తేదిన యుద్ధప్రాతిపదికన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమిష్టిగా కలిసి విజయవంతం చేద్దామని ప్రభుత్వ వైద్యాధికారి ఇమ్రాన్ కోరారు.సోమవారం స్థానిక ప్రాథమిక వైద్యశాలలో వైద్య సిబ్బంది,అంగన్‌వాడీ, ఆశావర్కర్లు,వలంటీర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ భయంకరమైన పోలియో వైరస్ వ్యాపించకుండా అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలన్నారు.0-5 సంవత్సరాలలోపు పిల్లలు 4166 మంది ఉన్నారని పల్స్‌పోలియో కేంద్రాలు 32 ముగ్గురు సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో 66 టీమ్‌లుగా విడిపోయి 132 మంది సిబ్బంది పనిచేస్తారన్నారు.ఇందులో పారామెడికల్ సిబ్బంది,అంగన్‌వాడీ టీచర్లు,ఆశావర్కర్లు,వాలంటీర్లు,టీచర్లు పాల్గొంటారని పోలియో వ్యాక్సిన్ కూడా 350 వైల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు.ఒక మొబైల్ టీమ్,ఒక ట్రాన్స్‌సిట్ టీమ్‌ను ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రామలింగారెడ్డి,వెంకటేశ్వర్లు,రాంమోహన్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ,సీతరాములు,ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీలమ్మ,వైద్యసిబ్బంది,అంగన్‌వాడీ,ఆశా సిబ్బంది,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫరూక్‌ను ముస్లీంలు నమ్మరు.. ఖబడ్దార్ ఫిరోజ్ నోరు అదుపులో పెట్టుకో

**–శిల్పాను టచ్‌చేయాలంటే మా ముస్లీంలను దాటి వెళ్లాలి–వైయస్‌ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి**



**నంద్యాల విద్య, ఫిబ్రవరి 26, ప్రభాతవార్తః** ఎన్నికల కోలాహలం మొదలయింది. మాటల తూటాలు పేలుతున్నాయి. ఇటీవల నంద్యాల అసె ంబ్లీ టిడిపి అభ్యర్థి ఫరూక్ కుమారుడు ఫిరోజ్ మాట్లాడిన మాటలకు వైఎస్సా ర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జిఎం గౌస్ పీర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఫరూక్‌పై, ఫిరోజ్‌పై ఆయన ధ్వజమెత్తారు. ఆయన మాట్లాడుతూ టిడిపి నేత ఫరూక్ 40 సంవత ్సరాలు రాజకీయాల్లో ఉన్నా ఏ ఒక్క ముస్లీంలకు సహాయం చేయలేదని ఆరోపించారు. పార్టీలోను ముస్లీం నేతలను ఎదగకుండా పార్టీ అధికారంలోకి వచ్చినా పదవులు రాకుండా అడ్డుకున్నారని విమర్శించారు. ఫరూక్ అసమర్థ రాజకీయాల మూలంగానే నేడు నంద్యాల్లో ఇతరులు రాజకీయాలు చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఒక్క అవకాశం ఇవ్వాలని ఫరూక్ కోరుతున్నా నంద్యాల ప్రజలు ఏమాత్రం నమ ్మడం లేదని ముఖ్యంగా ముస్లీంలు కూడ ఆయనను నమ్మడం లేదని ఆరోపించారు. ఫరూక్ మాటల మాంత్రికుడే తప్పా చేతల మనిషి కాదన్నారు. నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి వచ్చాక నంద్యాల్లో ముస్లీంలకు ఎన్నో పదవులు వచ్చాయని ఆయన వివరించారు. శిల్పా కుటుంబం సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరయ్యారని ఫరూక్ 40 సంవత ్సరాలు రాజకీయాల్లో ఉంటూ ఎక్కువ కాలం పదవుల్లో ఉన్నప్పటికి నంద్యాల ప్రజలకు ఎలాంటి సేవలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. చిన్నా పెద్ద తేడా లేకుండా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ వైఖరీపై ఆయన మండిపడ్డారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితువు పలికారు.శిల్పాను టచ్‌చేయాలంటే ముందు ముస్లీం సంఘాలను, మమ్ములను దాటి వెళ్లాని జిఎం గౌస్‌పీరా టిడిపి నేతలను హెచ్చరించారు. ఏవరు అభివృద్ధి చేశారో వారిని ప్రజలు గెలిపిస్తారని శిల్పాను 70 వేల మెజార్టీతో ముస్లీం మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలు అందరం కలిసి గెలిపించుకుంటామని రాష్ట్ర కార్యదర్శి గౌస్‌పీరా పేర్కొన్నారు. సమావేశంలో వైసీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలను రక్షిద్దాం..వారిని ఉన్నత చదువులు చదివిద్దాం




**చాగలమర్రి,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:** సమాజంలో ఆడపిల్లలు వివక్షకు గురికాకుండా రక్షించి భావి భవిష్యత్తులో పురుషులకు సమానంగా ఉన్నత చదువులు చదివించి మహిళా సాధికారత సాధించుటకొరకు కృషి చేద్దామని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుశీలమ్మ సూచించారు.సోమవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో,బాలికల ఉన్నత పాఠశాలలో,ప్రభుత్వ వైద్యశాలలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బేఠి బచావో బేఠి పడావో జాతీయ కార్యక్రమంలో భాగంగా బాలికలను చైతన్యవంతం చేయుటకు సమావేశపరిచి పలు సూచనలు,సలహాలు ఇచ్చామన్నారు.భారతదేశంలోని బాలికల సంక్షేమం కోసం,వారి చదువుల కోసం భారత ప్రభుత్వం 2015లో హర్యానాలో పానిపట్‌లో వందలాది కోట్ల నిధులతో ఈ పథకం ప్రారంభించబడిందన్నారు.పథకం యొక్క ఉద్దేశ్యం లింగవివక్ష,మహిళా సాధికారత కోసం ప్రారంభించబడిందని,మహిళా శిశు అభివృద్ధి,ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ,విద్యామంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమన్నారు.ఆడపిల్లల పట్ల వివక్ష పెరిగి భ్రూణహత్యలు,అబార్షన్లకు దారితీస్తుందని మగ పిల్లల శాతం పెరిగి ఆడపిల్లల శాతం తగ్గుతుందని దీనికి కారణం లింగవివక్ష అని అలాంటిది ఎక్కడ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి,కోటయ్య,వైద్య సిబ్బంది,అంగన్‌వాడీ కార్యకర్తలు,ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి26,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకంనకు నెల్లూరు వాస్తవ్యులు చెరుకూరి చెన్నప్పనాయుడు దపంతులు రూ.1,00,116/-లు విరాళమును సహాయ కార్యనిర్వహణాదికారి ఎం.ఫణిధర్‌ప్రసాద్‌కు అందజేసారు.అదే విధంగా సుష్మ మార్నెని కుటుంబ సభ్యులు రూ.1,00,011/-లను విరాళముగా పర్యవేక్షకులు నాగారాజుకు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విడివిడిగా ఇరువురు విరాళాలు అందజేసారు.తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతకు అందజేసారు.

## జాతీయ లోక అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



**ఆత్మకూరు ఫిబ్రవరి26,ప్రభాతవార్త:** మార్చి 9వతేదిన జరిగే జాతీయ లోక అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పట్టణంలోని కోర్టులో పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక అదాలత్‌లో వీలైనని ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యే విదంగా కృషి చేయాలని తెలిపారు. రాజీ కాదగ్గ కేసులు, చెక్ బౌన్సు కేసులు, క్రిమినల్ కేసులు, 10లీటర్ల లోపు లిక్కర్ కేసులు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పి శ్రీనివాసరావు, సిఐ లక్ష్మినారాయణ, రూరల్ సిఐ నాగభూషణం, పాములపాడు ఎస్ఐ ఆశోక్, వెలుగోడు ఎస్ఐ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారి విగ్రహా ప్రతిష్టలో చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి



**ఆవుకు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్తః** ఆవుకు మండలంలోని మెట్టుపల్లె గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారి విగ్రహా ప్రతిష్ట మహోత ్సవ కార్యక్రమంలో సోమవారం వైసీపీ ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో చల్లా విఘ్నే ్శర్‌రెడ్డి అమ్మవారికి ప్రతే ్యక పూజలు కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈకార్యక్రమంలో ఆవుకు పట్టణ మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రనాద్‌రెడ్డి, వైసీపీ నాయకులు, ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ పోరాట దీక్షకు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**నంద్యాల, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనంతపురంలో సోమవారం నిర్వహించే ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ పోరాట దీక్షకు నంద్యాల నుండి పెద్దఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు. నంద్యాల డీసీసీ జనరల్ సెక్రటరీ సయ్యద్ రియాజ్‌బాషా నేతృత్వంలో కా ంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు వాహనాల్లో పెద్దఎత్తున బయల్దేరి వెళ్లారు. ఈసందర్భంగా రియాజ్‌బాషా మాట్లాడుతూ ఏపీలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి లేదని, యువతకు ఉద్యోగ అవకాశాలు లేవని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వైసీపీ, తెదేపా రెండు దొందు దొందే అని ఏపీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడంలో రెండు పార్టీలు పూర్తిగా విఫలమయ్యాన్నారు. ఒక్క కాంగ్రెస్‌తోనే ఏపీకి ప్రత్యేక హోదా, రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనంతపురంలో చేపట్టే ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ పోరాట దీక్షకు పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులతో కలిసి తరలి వెళుతున్నట్లు ఆయన తెలిపారు. సభకు వెళ్లిన వారిలో కోశాధికారి ప్రసాద్, జిలాన్‌బాషా, సలీం, బాలు, ప్రసాద్, మల్లన్న, నాగేంద్ర, జాకీర్‌బాషా, అహ్మద్ బాషా సలీం, మన్సూర్ తదితరులు ఉన్నారు.

## దేవనబండలో దోమల మందు పిచికారి

**పత్తికొండ,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** మండల పరిధిలోని దేవనబండ గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు కావడంతో జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి చంద్రశేఖర్ గ్రామాన్ని సందర్శించి దోమల మందు పిచికారి చేయించారు. పుచ్చకాయలమాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దేవనబండ గ్రామం నందు రాఘవేంద్రరెడ్డి కుమారుడు ఉదయ్ రాంచరణ్ అనే 12ఏళ్ల బాలుడికి డెంగ్యూ నమోదు కావడంతో గ్రామంలో ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే మరియు లార్వాలు కనుగొని తీయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు దోమల వలన వచ్చే వ్యాధులు,రాకుండ తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేసినట్లు తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు,సూపర్‌వైజర్ రవికుమార్,ఎంఎల్‌హెచ్‌పి రాజేశ్వరి,ఆరోగ్య కార్యకర్త రుద్రమ్మ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా స్థలం కబ్జా చేశారు..

**:– పంచాయతీ సెక్రటరీపై చర్యలు తీసుకోవాలి :– ఆర్డీఓకి ఫిర్యాదు చేసిన దివ్యాంగురాలు**

**పత్తికొండ,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హోసూరు గ్రామంలో స.నం 625లో ఇంటి నంబర్1-1కు సంబంధించిన సెంటు స్థలాన్ని కబ్జా చేశారని దివ్యాంగురాలు రంగమ్మ పత్తికొండ ఆర్డీఓ నీలపు రామలక్ష్మికి సోమవారం స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగురాలు రంగమ ్మ మాట్లాడుతూ తన తండ్రి చిన్న రామన్నకు సంబంధించిన సెంటు స్థలం ఇవ్వాలని అన్నదమ్ములతో పోరాటం చేస్తున్నానని ఆ స్థలం మునెప్ప కబ్జా చేసి ఇల్లు నిర్మిస్తున్నారని 31-8-2023న పంచాయతీ సెక్రటరీ మునిస్వామికి వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగురాలు అని చూడకుండ నాపై కక్ష్యపూరితంగా మునెప్పకు స్థలాన్ని రాసిచ్చారని పంచాయతీ సెక్రటరీపై మండిపడ్డారు. రాబోయే రోజుల్లో ఆ స్థలంపై వివాదం జరిగితే నాకు ఏమైనా నష్టం కలిగినచో పంచాయతీ సెక్రటరీ పూర్తి భాద్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఆ స్థలంపై సమగ్ర విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

## రైతుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి



**పత్తికొండ,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** రైతుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ కృష్ణయ్య,సిపిఎం నాయకులు దస్తగిరి,సిఐటియు నాయకులు వెంకటేశ్వరరెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబీరసూల్,మద్దిలేటిశెట్టి, కారుమంచిలు అన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో 13రోజులుగా పోరాటం సాగిస్తున్నటువంటి రైతులకు మద్దతుగా సోమవారం రైతుసంఘం,కార్మిక సంఘాల ఆద్వర్యంలో స్థానిక గెస్ట్‌హౌస్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు స్కూటర్ ర్యాలీ నాలుగు స్థంబాల కూడలి ధ్గగర రైతుసంఘం తాలుక అధ్యక్షుడు పెద్ద ఈరన్న అధ్యక్షతన నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం,ఏఐటియుసి ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్,ప్రజానాట్యమండలి నాయకులు ఉమాపతి,పులికొండ,నెట్టకంటయ్య,రాజప్ప,పెద్దయ్య,హనుమేష్,అల్తాఫ్,వెంకట్రాముడు,తిమ్మన్న,సుంకన్న,ఉచ్చురప్ప తదితరులున్నారు.

## సమస్యను పరిష్కరించాలి



**హోళగుంద,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హోళగుందలో 6వ వార్డులో సర్వేనంబర్ 560/ఎ,560/బి,560/సిలు ఆన్‌లైన్ నందు తప్పుగా నమోదు చేశారని అధికారులు తక్షణమే సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని ఆ వార్డు ప్రజలు కోరుతున్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము గత 50ఏళ్ల నుండి జీవనం సాగిస్తున్నామని మేము నివసిస్తున్నటువంటి స్థలములు రిజిస్ట్రేషన్ కావడం లేదని ఎందుకు రిజిస్ట్రేషన్ కావడం లేదని మేము రిజిస్టర్ ఆఫీసర్‌ని విచారించగా ఆయన మీరు నివసిస్తున్నటువంటి సర్వేనంబర్లు ఆన్‌లైన్ నందు కాలువ చూపిస్తుందని కావున మీ స్థలాలు రిజిస్టర్ కావడం లేదని తెలిపారన్నారు. ఈ విషయమై పంచాయతీ సెక్రటరీని కలవడం జరిగిందని కానీ సెక్రటరీ అది నా పరిధిలో లేదని మీరు తహశీల్దార్‌ను సంప్రదించాలని తెలిపారన్నారు. ఈ స.నంలు ఆన్‌లైన్ నందు చెక్ చేయగా 560/ఎ,బి,సి దాదాపు 93సెంట్లు ఉందని ఇది కాలువగా,రోడ్డుగా చూపిస్తుందని దయచేసి ఈ విషయాన్ని విచారించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని వారు కోరారు.


## మహాశివరాత్రి బ్రహోత్సవాలకు ప్రముఖులకు ఆహ్వానం





**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి26,ప్రభా తవార్త :** శ్రీగిరిక్షేత్రంలో మార్చి 1 వ తేది నుండి 11 వ తేది వరకు అంగరంగ వైభవంగా శ్రీశైలం జరిగే బ్రహ్మోత్సవాలకు సోమవారంనాడు ప్రముఖులకు శ్రీశైలదేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు ఆహ్వాన పత్రికలను అందజేసారు.వీరిలో ఏపి ఉపము ఖ్యమంత్రి మరియు దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకు,శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డికి,నంధ్యాల ఏంపి పోచా బ్రహ్మానందరెడ్డికి,నంద్యాల జిల్లా ఏస్పి రఘువీర్‌రెడ్డికి,జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసరావుకు ఆహ్వానపత్రికలను అందజేసారు.ఆహ్వాన పత్రికలు అందజేసిన వారిలో ఆలయ ఏఈఓ హరిదాసు,పర్యవేక్షకులు స్వాములు,అర్చకస్వాములు తదితరులు పాల్గోన్నారు.ఈ సందర్భంగా ప్రముఖులకు అర్చకస్వాములు వేద అశీర్వచనంతో శేషవస్త్రాలు,ప్రసాదాలు అందజేయడం జరిగింది.

## అబద్ధపు హామీలు ఇచ్చి మాట తప్పిన జగన్



**ఆత్మకూరు ఫిబ్రవరి26,ప్రభాతవార్త:** మద్యం నిషేదం చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారని శ్రీశైలం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలోకి రావడమే లక్ష్యంగా 2019 ఎన్నికలకు ముందు జగన్‌రెడ్డి ఇవ్వని హామీ లేదు చెప్పని అబద్ధం లేదని దశల వారి మద్య నిషేదం నవరత్నాలో ఇదొక రత్నమంటూ మాయమాటలు చెప్పిన జగన్‌రెడ్డి మద్యం పాననిషేదం చేశాకే ఓట్లు అడుగుతానని చెప్పి లాక్షలాది మంది మహిళలను మాయమాటలు చెప్పారన్నారు. మద్యంపై ఆదాయాన్ని తాకట్టు పెట్టి ఏకంగా రూ.20వేల కోట్ల రుణం తీసుకున్నారన్నారు. గత ఐదేళ్ళలో సుమారు లక్షల కోట్ల రూపాయాలు మద్యం విక్రయాలు సాగించిన రికార్డు కూడా జగన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వైసిపి నేతల కన్నుసన్నలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4లక్షల బెల్టు షాపులు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఇప్పటికే 30వేల మంది నాసిరకం మద్యం తాగి మృత్యువాత పడ్డారని ఆరోపించారు. మద్యపాన నిషేద హామీని విస్మరించిన జగన్‌కు రాబోయో ఎని ్నకల్లో ఓటు ఆడిగే హాక్కు లేదన్నారు.

